# పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**టీ మీడియా, అక్టోబర్ 8,కొణిజర్ల:**స్తంభాద్రి పోలీస్ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు.పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొణిజర్ల పోలీస్ స్టేషన్ ప్రక్కన ఏర్పాటు చేసిన హెచ్ పి సి యల్ పెట్రోల్ బంకును బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ద్వారా నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడమే కాకుండా దీనిపై వచ్చే ఆదాయాన్ని పోలీసు సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలకుఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నాణ్యతా ప్రమాణాలను పాటించే పోలీస్ పెట్రోల్ బంక్ కు మంచి గుర్తింపు వస్తుందని ఆకాంక్షించారు. వినియోగదారులు తప్పకుండా పోలీస్ పెట్రోల్ బంక్ ను సందర్శించి పోలీస్ సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా యాప్ ద్వారా నగదు చెల్లింపులు జరిపితే డిస్కౌంట్ సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఎస్బి ఏసీపీ మహేష్, ఏ ఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, నఫ్సాద్ .టి.ఎన్ చీఫ్ రీజినల్ మేనేజర్, సమ్మయ్య. (సేల్స్ ఆఫీసర్) సంకేత్ (ఇంజనీరింగ్ ఆఫీసర్)బి. రాహుల్(ఇంజనీరింగ్ ఆఫీసర్) సిఐ సాగర్,, అర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, నాగుల్ మీరా, కొణిజర్ల ఎస్సై సూరజ్ పాల్గొన్నారు.





## డైలీ వేజ్ వర్కర్లను పర్మిట్ చేయాలి

**-27వ రోజు నిరావాదిక సమ్మె**

**టీ మీడియా, అక్టోబర్ 8,మధిర:**గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటినింజెంట్ వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకై బుధవారం మధిర ఎస్టి గర్ల్స్ హాస్టల్ ముందు ఎస్టి గర్ల్స్, ఎస్టీ బాయ్స్ హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లు 27వ రోజు నిరవాదిక సమ్మె ను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కర్లను పర్మినెంట్ చేయాలి, టైం స్కేల్ పెంచాలి, ఇప్పటివరకు జిల్లాకలెక్టర్ గెజిటెడ్ ప్రకారం జీతాలు చెల్లించాలి, మరణించిన వారి స్ధానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలి, పూర్తి కాలం పనిచేస్తున్న వారందరికీ పూర్తి వేతనాలు ఇవ్వాలి అని, పలు డిమాండ్లతో కూడిన నిరావధిక సమ్మెను చేపట్టాం. మా డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు ఈరోజు నుండి హాస్టల్లో వంట బంద్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కె.పద్మ,ఈ.శాంత, పి.మరియమ్మ, భారతి, సలీమా, ఆర్. గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# టపాసుల అక్రమ స్థావరాలపై దాడులు

**టీ మీడియా, అక్టోబర్ 8,భద్రాచలం :**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు దీపావళి టపాసుల అక్రమ నిల్వలపై జిల్లా టాస్కోర్స్ ,భద్రాచలం పోలీసులు సంయుక్తంగా దాడులను నిర్వహించడం జరిగింది.భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ,ఇండస్ట్రియల్ ఏరియా , గ్యాస్ గౌడన్ ఏరియాలలో జనావాస ప్రాంతాలలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన నలుగురు వ్యక్తులపై భద్రాచలం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడమైనది.సుమారుగా పది లక్షల రూపాయల విలువ గల దీపావళి టపాసులను స్వాదీనం చేసుకున్నారు.ఎవరైనా అనుమతులు లేకుండా,నియమ నిబంధనలను పాటించకుండా దీపావళి టపాసులను అక్రమంగా నిల్వ ఉంచితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం సీఐ నాగరాజు తెలిపారు.ఈ విధంగా నివాస ప్రాంతాలలో ఉంచిన నిల్వల వలన గతంలో చాలా చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించి అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగింది.ప్రజాహితార్థం ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎవరైనా ఈ విధంగా టపాసులను అక్రమంగా నిల్వ ఉంచినట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 నకు గానీ,స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ మరియు సీఐ నాగరాజు కోరారు.ఇట్టి దాడులలో టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## పెన్షనర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

**టీ మీడియా, అక్టోబర్ 8,కొత్తగూడెం :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కొత్తగూడెం హెడ్ క్వార్టర్స్ యూనిట్ కార్యవర్గాన్ని బుధవారం కొత్తగూడెం రామ టాకీస్ రోడ్డు లోని అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల్.రాములు, కార్యదర్శిగా ఐ.మనోహర్ భాస్కర్, ఫైనాన్స్ సెక్రటరీగా ఎస్కే.గులామహమ్మద్, అసోసియేట్ ప్రెసిడెంట్గా పి.వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్లుగా సిహెచ్ ఎల్ ఎన్.శాస్త్రి, వి.జైన్, జాయింట్ సెక్రటరీగా సిహెచ్.రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.స్వర్ణకుమారి, పబ్లిసిటీ సెక్రటరీగా ఏ.నరసింహారావు, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్లుగా ఎస్కే.ఇమామ్, ఆర్.లక్ష్మీనారాయణ, బి.వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారిగా డి.స్వామిదాస్ (ఇల్లెందు), అబ్జర్వర్గా ఎండీ.నిజాముద్దీన్ (కొత్తగూడెం) వ్యవహరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ జే ఆర్. వెస్లీ, ఆర్.వెంకటేశ్వరరావు గౌరవ అతిథులుగా పాల్గొని పర్యవేక్షణ చేసి, నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పోలింగ్ లో ప్రిసైడింగ్ అధికారులే కీలకం

**-ఎంపీడీవో శ్రీనివాసరావు**

**టీ మీడియా, అక్టోబర్ 08, సింగరేణి (కారేపల్లి):**
పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్రే కీలకమని సింగరేణి మండల ఎంపీడీవో పి.శ్రీనివాసరావు అన్నారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల విధులలో పాల్గొనే ప్రిసైడిరగ్ అధికార్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ పోలింగ్ రోజు పీవో, ఏపీవోలు చేపట్టాల్సిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో ప్రతి అంశాన్ని పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ ముందు రోజు, పొలింగ్ రోజు ఇచ్చే ఫారాలు, నివేదికలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి ప్రతీ విషయంలో చాలా జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ రోజు జాగ్రత్తగా సరిచూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, మాస్టర్ ట్రైనీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత

**టీ మీడియా, అక్టోబర్ 08, సింగరేణి (కారేపల్లి):**
చిన్ననాటి స్నేహితుడు గుండెపోటుతో మృతి చెందటంతో చలించిన తోటి మిత్రులు మృతిని కుటుంబానికి అండగా నిలిచారు. సింగరేణి మండలం పేరేపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాలీమ్ కారేపల్లి హైస్కూల్లో 1993 లో పదో తరగతి చదివాడు. నెల రోజుల క్రితం గుండె పోటుతో షేక్ ఖాలీమ్ హైదరాబాద్ లో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు బుధవారం పేరేపల్లి లో ఖాలీమ్ కుటుంబానిని సందర్శించి మిత్రుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నాటి పదో తరగతి బ్యాచ్ స్నేహితులు అంతా కలిసి జమ చేసిన రూ. 30 వేల రూపాయలు మిత్రుని కుటుంబానికి అందజేశారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదార్యాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కందుల ప్రసాద్, సాగర్, రాంబాబు, లక్ష్మణ్, శంకర్, భీమవరపు రవి, సిహెచ్ రమేష్, సామినేని రవి, దిండిగల రవి, పిచ్చయ్య, వేములూరి వీరభద్రచారి, పులకాని దేవేందర్ రెడ్డి, గోవర్ధనాచారి తదితరులు పాల్గొన్నారు.



## మద్యం దుకాణాల లైసెన్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**టీ మీడియా, అక్టోబర్ 08, సింగరేణి (కారేపల్లి) :** సింగరేణి ఎక్సైజ్ పరిధిలో మద్యం దుకాణాల లైసెన్సుల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సిఐ ఎం.ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కారేపల్లి మండల కేంద్రంలో 1,2,3 షాపులు జనరల్ కు, 4వ షాపు ఎస్టీ, కామేపల్లి మండలంలో 3 దుకాణాలు ఎస్టీ, ఏన్కూరు మండలంలో మూడు దుకాణాలు ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించినట్లు పేర్కొన్నారు. అసక్తి కలవారు ఈనెల 18 లోపు రూ.3లక్షల డిడి లేదా చలానాలు తీసి జిల్లా కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఈనెల 23న లక్కీ డ్రా ద్వారా షాపుల కేటాయింపు ఉంటుందని తెలిపారు.



## రైతులను సతాయిస్తే ఊరుకోం'

**సిపిఎం నాయకులు బాదావత్ శీను**

**టీ మీడియా అక్టోబర్ 8 కామేపల్లి:**
ఎకర పొలమున్న రైతును యూరియా కోసం తిప్పితే హాకా సెంటర్లపై దాడి చేసి రైతులకు ముందుండి పంపిణీ చేస్తామని సిపిఎం సీనియర్ నాయకులు వింజ నాగభూషణం మరియు బాదావత్ శీను అన్నారు. హాకా సెంటర్లకు ప్రభుత్వం సరఫరా చేసిన యూరియా లెక్కలు చూపాలి. ఎకరం పొలం ఉన్న రైతును యూరియా కోసం వేధిస్తే హాకా సెంటర్లపై రైతులతో కలిసి దాడి చేస్తామన్నారు. రైతులకు కావలసినంత యూరియా కోసం కేంద్రంతో కొట్లాడేందుకు పాలక ప్రభుత్వంతో కొట్లాడేందుకు ధర్నాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. బుధవారం ఉదయం కొత్త లింగాల వ్యవసాయ సహకార సంఘాల సబ్ సెంటర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో సాగు పెరిగిందని దానికి అనుగుణంగా ముందు జాగ్రత్తగా తెప్పించుకొని నిల్వ ఉంచి రైతులకు సకాలంలో యూరియా అందించే ముందు చూపు లేకపోవడం వల్లనే రైతులకు యూరియా గోస తగిలిందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో రైతులకు యూరియా పంపిణీ చేయాలని లేకపోతే ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు.





## వృద్ధాశ్రమానికి బియ్యం వితరణ

**టి మీడియా, అక్టోబర్ 8,పినపాక ప్రతినిధి:**
మణుగూరు ఏరియా సింగరేణి కార్మికుడు ఓసి- 2 ఎస్ అండ్ డి ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ సెక్షన్ లో పనిచేస్తున్న నాగుల సతీష్ రజిత దంపతుల కవల సోదరులు శ్లోక్ ద్రైవిక్, శర్విన్ దివిత్ జన్మదిన వేడుకలు బుధవారం అశ్వాపురం మండలం మంచికంటి నగర్ లోని ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమానికి క్వింటా బియ్యం వితరణగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. వృద్ధులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి, పండ్లు పంపిణీ చేశారు. చిన్నారులకు వృద్ధులు, బంధుమిత్రులు ఆశీస్సులు అందజేయడంతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ, సతీష్ రజిత దంపతుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం తమ చిన్నారుల జన్మదిన వేడుకలు సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ సామాజిక సేవా కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత నాగుల జ్యోతి, దాతల కుటుంబ సభ్యులు ఆశోద పద్మ, నాగుల సుగుణ, వెంకటి, రవికుమార్, మహేష్, గాయత్రి, వృద్ధాశ్రమం నిర్వాహకురాలు షహనాజ్ బేగం మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం

మధిర మండలం పరిధిలోని 175 మంది స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ వేదిక నందు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ట్రైనింగ్ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రతి అధికారి కొత్తగా ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు భావించి జాగ్రత్తగా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ఎక్కడా నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఈవిఎం యంత్రాలతో జరిగితే, స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ ద్వారా జరుగనున్నాయి అని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలను శిక్షణలో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. ట్రైనింగ్ హాల్ నుంచి సంపూర్ణ అవగాహన తో బయటకు పోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై సంపూర్ణ పట్టు ఉండాలన్నారు.రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి తీసుకున్న దగ్గర నుంచి మళ్లీ అప్పగించే వరకు పూర్తి బాధ్యత పోలింగ్ సిబ్బందిపై ఉంటుందని అన్నారు. రిజర్వ్ ఉన్న అధికారులు కూడా రిపోర్ట్ చేయాలని అన్నారు. శిక్షణకు రాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో మనం చేసే ప్రతి పని నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత, ఆనంద దీపావళి జరుపు కోవాలి

విద్యుత్ పనుల్లో లూజ్ వైర్లు, అతుకుల వైర్లు లేకుండా చూడాలని, అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం లతో వైద్య శిబిరం ఏర్పాటుచేసి, డ్రెస్సింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలని, దీపావళి పండుగ రోజు, స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రజలు ప్రమాదాలు, ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెం. 1077 కు కాల్ చేస్తే, అధికారులు స్పందించి, వెంటనే చర్యలు చేపడతారని అదనపు కలెక్టర్ తెలిపారుఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాద రావు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, ఎస్ఆర్%డ%బిజీ ఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ షఫీయుల్లా, జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. చందునాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, మధిర, వైరా, సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద రాజకీయాలను యువత తిప్పి కొట్టాలి

**డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్**
**యువత సామాజిక పోరాటాలు చేయాలి : కేవీపీఎస్ డివిజన్ కార్యదర్శి శ్రీను**
**యువశక్తి నిర్వహిస్తున్న పాలకులు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు...**
**యువత సేవా కార్యక్రమంలో ముందుండాలి : జిల్లా అధ్యక్షులు చింతల రమేష్**
**డీవైఎఫ్ఐ 13వ పాలేరు డివిజన్ మహాసభలో వక్తలు పిలుపులు**



మాట్లాడుతున్న షేక్ బషీరుద్దీన్

**టి మీడియా, అక్టోబర్ 8, తిరుమలాయపాలెం**
మతోన్మాద రాజకీయాలు తిప్పికొట్టే విధంగా యువత ఉద్యమాలకు రావాలని, రాజకీయాలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు. బుధవారం పాలేరు డివిజన్ డివైఎఫ్ఐ 13వ మహాసభ స్థానిక పిండిప్రోలు గ్రామంలో జరిగింది. రాసాల నవీన్, మాచర్ల రాజశేఖర్, తోట నరేష్ రెడ్డి, భూక్య వనజ అధ్యక్షత వహించారు. ఈ మహాసభకు ముఖ్య వక్తగా షేక్ బషీరుద్దీన్ హాజరై మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యువతను తప్పిదారు పట్టిస్తూ మతోన్మాద రాజకీయాలకు నడిపిస్తుందని అన్నారు. ముస్లిం, క్రిస్టియన్స్, బౌద్ధులు, ఇస్కాకులపైన రెచ్చగొట్టే విధంగా యువతను ప్రేరేపిస్తుందని ఈ మతోన్మాద రాజకీయాన్ని తిప్పికొట్టేందుకు యువత చైతన్యం కావాలని అని పిలుపునిచ్చారు. ఈ భారత దేశంలో అందరూ అన్నదమ్ములని, కలిసిమెలిసి లౌకికత్వంతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు. యువతకు ఉద్యోగావకాశాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని, అవి ప్రభుత్వాలు చేయకుండా యువతను తప్పుదారి పట్టించేందుకు అనేక రకాల మార్గాలను ఎంచుకుంటున్నారని ఆయన వివరించారు. అందుకే అలాంటి తప్పుదారిలో నడవకుండా సక్రమమైన మార్గంలో డివైఎఫ్ఐ చూపిన బాటలో నడవాలని సూచించారు.

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నాయని, ప్రపంచంలో ఎక్కడా లేని శక్తి భారతదేశంలో ఉందని, దాని ఉపయోగించుకోవడం వల్ల ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని, యువశక్తిని సక్రమంగా ఉపయోగించుకుంటే ప్రపంచం నెంబర్ వన్ దేశంగా భారతదేశ ఉంటుందని ఆయన అన్నారు.

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల రమేష్ మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపైన యోజన రంగ సమస్యల పైన విద్యార్థులు కలిసి పోరాటం చేయాలని ఆయన కోరారు.


అనంతరం కేవీపీఎస్ డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ సామాజిక పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ ప్రారంభోత్సవ సూచికగా డివైఎఫ్ఐ జెండాను సీనియర్ నాయకులు పొన్నం మురళి ఆవిష్కరించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో నిర్మించబోయే పోరాడి గురించి చర్చించడం జరిగింది. పదికిపైన తీర్మానాలు మహాసభ ఆమోదించింది. అనంతరం 28 మందితో నూతన కమిటీని 13 మందితో కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకున్నారు.


ఈ మహాసభలో డివిజన్ నాయకులు దిండు మంగపతి, వంకత్తుల ప్రతాప్, చీర్ల చక్రి, నిమ్మల జగదీష్, కణతాల వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ, ఉరడి చంటి, సిద్దు, అరవింద్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఉమేష్, వరుణ్, పల్లి శ్రీనుతో పాటుగా మరో 150 మంది పాల్గొన్నారు. బింగి రమేష్, పిండి ప్రోలు గ్రామ నాయకులు దొండెటి నిర్మల్రావ్, బాబు, పద్మనాభల సుధాకర్, నాగాటి సురేష్, పప్పుల ప్రసాద్, పప్పులు ఉపేందర్, నెరసుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఇతర మంత్రులు

పెళ్లిళ్లు, ఇంటి నిర్మాణం, విద్య, ఈఎంఐ, ఆసుపత్రి ఖర్చులు తదితర సమస్యలతో తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. అప్పులు తీర్చలేక, వడ్డీలు కట్టలేక వారి వేదింపులు తట్టుకోలేక మనోవేదన గురవుతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమవి గొంతెమ్మ కోరికలు కావని ఆర్థిక సమస్యలు జీవన్మరణ సమస్యగా మారాయన్నారు. జిపిఎఫ్, ఈ ఎల్ తదితర ఆరు రకాలుగా బకాయిలు ఉన్నాయని అందులో రెండు రకాల మాత్రమే ప్రభుత్వం ఇస్తుందని మిగిలిన నాలుగు రకాలు తమ వేతనంలో నుంచి కట్ చేసుకుని ఉద్యోగ విరమణ పొందిన తర్వాత అందజేస్తారని తెలియజేశారు. తమ వద్ద కట్ చేసిన సొమ్మును కూడా ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్లో పెట్టడం దారుణమన్నారు. అనారోగ్యం మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13000 మంది ప్రభుత్వ ఉద్యోగం విరమణ చేసిన వారున్నారు. పెన్షన్ బకాయిలను నెలకు 1000 కోట్ల చొప్పున విడుదల చేయాలని వారు వేడుకుంటున్నారు. తాము ఎవరికి వ్యతిరేకం కాదని రోజు రోజుకు క్షీణిస్తున్న ఆరోగ్య పరిస్థితిలపై తమ ఆవేదనను వ్యక్తం చేసామని వారు తెలిపారు. ప్రెస్ క్లబ్ సమావేశంలో 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(రేవా) అధ్యక్షుడు సింగారపు జయరాం, ప్రధాన కార్యదర్శి మువ్వల భారతి, రామారావు, లక్ష్మయ్య, నాగేందర్, రామకోటేశ్వరరావు, గోవిందరావు, కృష్ణారావు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ఉత్సాహంగా కల్చరల్ వేడుకలు





**టీ మీడియా, అక్టోబర్ 8,ఖమ్మం:**స్థానిక స్వర్ణభారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బి.ఐ.టి.) అటానమస్ కళాశాలలో ఓటీటీ ప్లాట్ఫామ్ 'ఆహ' ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు ఇండియన్ ఐడల్ కార్యక్రమంలో పోటీ పడుతున్న గాయకులు అద్భుతమైన సంగీత ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమం కళాశాల విద్యార్థులందరికి ఉత్సాహభరితమైన అనుభూతిని కలిగించింది.పోటీదారులైన ధీరజ్, బృందా, పవన్ కళ్యాణ్, దర్శన్ నారాయణ తాజా పాపులర్ పాటలను సోలో మరియు గ్రూప్ గా ఆలపించి విద్యార్థుల మనసులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా చప్పట్లు కొడుతూ, పాటలకు తోడుగా పాడుతూ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు తమ కఠినమైన అకాడమిక్స్ నుండి రిలాక్స్ అవడానికి చాలా ఉపయోగపడతాయి అన్నారు. మా యస్.బి.ఐ.టి. లో విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాలలో కూడా చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తామని, ఇది వారి ఆత్మ విశ్వాసం, సృజనాత్మకత మరియు పరిపక్వతను పెంపొందిస్తుంది అన్నారు.కార్యక్రమం చివరిలో విద్యార్థులు ఈ తరహా ఉత్తేజభరిత కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల యాజమాన్యానికి ధన్యవాధాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి, ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాఎం ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, హెచ్.ఒ.డిలు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ట్రా సౌండ్ యంత్రం స్వాధీనం

ఖమ్మం అర్బన్) సంఘటన స్థలంలో ఉన్నారని అన్నారు.తక్షణమే పంచనామా నిర్వహించి, అధికారిక ఫిర్యాదు ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ లో పి.సి.పి.ఎన్.డి.టి. ఇతర సంబంధిత చట్టాల ఆధారంగా కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మద్యం షాపులకు

5 గంటల వరకు ధరఖాస్తులు స్వీకరిస్తామని, ధరఖాస్తులు 1.జిల్లా ఎక్సైజ్ అధికారి కార్యాలయం, బాబు క్యాంప్, కొత్తగూడెం. మరియు 2. ఎక్సైజ్ కమీషనర్ వారి కార్యాలయం, ఆబ్కారీ భవన్, నాంపల్లి, హైదరాబాద్ నందు స్వీకరించనున్నట్లు తెలిపారు . నూతన మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ అక్టోబర్ 23 న ఉదయం 11 గంటల నుండి కొత్తగూడెం క్లబ్, కొత్తగూడెం నందు జిల్లా కలెక్టర్ సమక్షంలో దరఖాస్తుల డ్రా తీయబడుతుందన్నారు.